మనం
కడప | అన్నమయ్య


# ఒంటిమిట్ట సీఐగా శ్రీహరి బాధ్యతలు



ఒంటిమిట్ట ఏప్రిల్ 13(మనం న్యూస్) : కర్నూల్ రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ ఆదేశాల మేరకు జరిగిన బదిలీల్లో ఒంటిమిట్ట సీఐగా శ్రీహరి సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన కడప నేర విభాగంలో విధులు నిర్వహిస్తూ బదిలీపై ఒంటిమిట్టకు వచ్చారు. ఇక్కడ సిఐగా పనిచేస్తున్న నరసింహారాజు బదిలీపై కడప నగరం తాలూకా పోలీస్ స్టేషన్కి వెళ్లారు. బాధ్యతలు చేపట్టిన సిఐ శ్రీహరికి ఒంటిమిట్ట ఎస్ ఐ శ్రీనివాసులు పుష్ప గుచ్చంతో స్వాగతం పలికారు.







# వైకాపా అరాచకాలను ఎండగట్టతాం

**తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు**

**పార్టీ బలోపేతమే లక్ష్యంగా చమర్తి దిశా నిర్దేశం**

రాజంపేట మనం న్యూస్ ఏప్రిల్ 13: గత వైకాపా ప్రభుత్వంలో వైసిపి నాయకులు పాల్పడిన భూ అక్ర మాలను /అరాచకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లా లని నియోజకవర్గ ఇన్చార్జి చమర్తి జగన్‌మోహన్‌రాజు పేర్కొన్నారు. సోమవారం నాడు స్థానిక నియోజకవర్గ పార్టీ కార్యాలయం నందు రాజంపేట మండల పార్టీ విస్తృతస్థాయి సమావేశానికి శ్రీ చమర్తి జగన్ మోహన్ రాజు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో వైకాపా అరాచకా లను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తలు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని,కార్యకర్తకు ఎటువంటి ఇబ్బంది వచ్చిన అండగా ఉంటానని చమర్తి హామీ ఇచ్చారు. అంతేకాకుండా రాబోయే రోజుల్లో పార్టీని మరింత శక్తివంతంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు సమన్వయంతో పని చేయాలని పార్టీ శ్రేణులకు జగన్ మోహన్ రాజు సూచించారు. అదేవిధంగా ఈనెల 16వ తేదీన ఉచిత మెగా వైట్ కంటి వైద్య శిబిరాన్ని విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు చమర్తి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర డైరెక్టర్/ మార్కెట్ కమిటీ చైర్మన్/వైస్ చైర్మన్ / పార్లమెంట్ కమిటీ సభ్యులు /మండల పార్టీ అధ్యక్షులు/ప్రధాన కార్యదర్శి/ మండల క్లస్టర్ ఇన్చార్జ్/ యూనిట్ ఇన్చార్జులు / గ్రామ అధ్యక్షులు/బూత్ కన్వీనర్లు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడిన నిందితునికి 20ఏళ్ళు కఠినకారాగారశిక్ష, 5వేలు జరిమానా



కడప ఏప్రిల్ 13(మనంన్యూస్): మైనర్ బాలికపై అత్యా చారానికి పాల్పడిన నిందితునికి 20 సంవత్సరాల కఠిన కారా గార శిక్ష మరియు 5000 రూపాయల జరిమానా విధించిన కడప జిల్లా ఫోక్సో కోర్ట్..కమలాపురంలో మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్.పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్. కమలాపురం మండల పరిధిలోని ఒక గ్రామం లో 02.07.2021 వ తేది మైనర్ బాలిక పై అత్యాచారానికి పాల్పడిన నిందితుడు అయిన పల్లా వెంకట విద్యా కిరణ్ ఏ్రా. కిరణ్ కుమార్, వయస్సు: 35 సం., తండ్రి: కొండయ్య, r/o D. No. 5/10, మీరాపురం గ్రామం, కమలాపురం మండలం కు 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష మరియు 5000 రూపాయల జరిమానా విధిస్తూ కడప జిల్లా POCSO కోర్ట్ జడ్జి టి.కేశవ తీర్పు వెలువరించినట్లు జిల్లా ఎస్.పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ తెలిపారు. కమలాపురం పోలీస్‌స్టేషన్‌లో సోమవారం సాయంత్రం మీడియాకు జిల్లా ఎస్.పీ వివరాలు వెల్లడించారు. మహిళలపై జరిగే నేరాలపై జిల్లా పోలీస్ శాఖ కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకుంటుందని ఎస్.పీ తెలిపారు. శక్తి టీములు, స్కూళ్ళు, కాలేజీలవద్ద డ్రోన్ల తో నిఘా ఉంచడం జరుగుతోందన్నారు. క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ తో ముద్దాయికి కఠిన శిక్ష పడేలా కృషి చేసిన అప్పటి డి.ఎస్.పీ సునీల్, కోర్ట్ మానిటరింగ్ సెల్ సిబ్బంది, సి.ఐ మోహన్ సిబ్బందిని జిల్లా ఎస్.పీ అభినందించారు.

కేసు వివరాలు: కమలాపురం పియస్ క్రైం నెంబర్ : 118/2021, Vide SPL యస్ సి ఫోక్సో నెంబర్ – 156/2022. U/Sec- 376(2)(i) IPC and Sec 5 (m) r/w 6 of POCSO Act.

ముద్దాయి పేరు, వివరాలు: పల్లా వెంకట విద్యాకిరణ్ @ P. కిరణ్ కుమార్, వయస్సు: 35 సం., తండ్రి: కొండయ్య, డోర్ నెంబర్ 5/10, మీరాపురం గ్రామం, కమలాపురం మండలం.

ముద్దాయి నేరానికి పాల్పడిన తీరు:

02.07.2021 వ తేది కమలాపురం మండల పరిధిలోని ఒక గ్రామం లో బాధితురాలి ఇంటి దగ్గరకు తన పని నిమిత్తం పోయిన ముద్దాయి, ఆ సమయంలో బాధితురాలి ఇంటిలో ఎవరూ లేని విషయాన్ని గమనించి ఎలాగైనా బాధితురాలిని శారీరకంగా అనుభవించాలనే ఉద్దేశంతో బాధితురాలికి మాయ మాటలు చెప్పి, ఇంటిలోనికి తీసుకొని పోయి తన సెల్ ఫోన్ ను బాధితురాలికి ఇచ్చి చూసుకుంటూ ఉండమని చెప్పి బాధితురాలి పై పడి, బాధితురాలిని అత్యాచారం చెయ్యడానికి ప్రయత్నించగా, బాధితురాలు గట్టిగా అరిచి మా అమ్మానాన్నలకు చెబుతా అని కేకలు వేయడంతో బాధితురాలి ఇంటిలో నుండి పరారైన ముద్దాయి. ఈ సంఘటనపై కమలాపురం పోలీసు స్టేషన్ నందు అప్పటి సబ్– ఇన్స్పెక్టర్ టి. తులసీ నాగ ప్రసాద్ కేసు నమోదు చెయ్యగా, అప్పటి కడప.యస్ డిపిఓ బి.సునీల్ పూర్తి ఆధారాలతో ముద్దాయిని అరెస్ట్ చేసి తదుపరి కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేయడమైనది.

తీర్పు ముఖ్యాంశాలు: ఈ కేసులో ప్రాసిక్యూషన్ ప్రవేశపెట్టిన సాక్ష్యాలను మరియు దర్యాప్తు అధికారుల నివేదికలను నిశితంగా పరిశీలించిన కడప జిల్లా ఫోక్సో కోర్ట్ జడ్జి టి. కేశవ, నిందితునిపై మోపబడిన నేరం రుజువైనట్లు నిర్ధారించారు. మరియు బాదితురాలికి ప్రభుత్వం తరుపున 10,50,000 రూపాయల డబ్బును పరిహారం కింద ఇవ్వవల సిందిగా కడప జిల్లా కలెక్టర్‌ని ఆదేశించారు.


శిక్ష:ముద్దాయికి 20 సంవత్సరాల కటిన కారాగార శిక్ష మరియు 5000రూపాయల జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు.

సహకరించిన సిబ్బంది:

ఈ కేసులో నిందితులకు శిక్ష పడేలా 17 మంది సాక్షుల సాక్షాలను కోర్ట్ వారికి సమర్థవంతంగా వినిపించిన స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ (యస్ పియల్ పిపి) కొమ్మినేని వేణు గోపాల్ . ఈకేసు ను పూర్తి ఆధారాలతో సమగ్ర విచారణ జరిపి ఛార్జ్ షీట్ ను ఫైల్ చేసిన అప్పటి కడప.యస్ డిపిఓ బి . సునీల్ ని మరియు సాక్షులను సకాలంలో హాజరు పెట్టేలా పర్యవేక్షించిన కమలాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆర్ . మోహన్ ని, కమలాపురం యస్ ఐ ఏ. విద్యాసాగర్ ని, వీరికి సహకరించిన కోర్టు మానిటరింగ్ సెల్ సిబ్బంది ఏయస్ఐ 1773 ఏ.నాగేంద్ర, కమలాపురం పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్స్ పిసి 2591 టి.శ్రీధర్, పిసి 592 ఎన్ సింహారాయుడు, PC 2773 యు. సుబ్బరాయుడు లను కడప జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ ప్రత్యేకంగా అభినందించారు.

# చిట్వేలిలో రూ.6,30,354లక్షల విలువైన సీఎం సహాయనిధిని బాధితులకు అందజేసిన ముక్కా వరలక్ష్మి





చిట్వేలీ ఏప్రిల్ 13 మనంన్యూస్ ప్రతినిధి: చిట్వేలి మండలంలో సోమవారం పర్యటించి రూ.6,30,354 లక్షల విలువైన సీఎం సహాయ నిధి చెక్కులను పలువురు బాధితులకు అందజేసిన రైల్వేకోడూరు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్, కూడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి. ఈ సందర్భంగా మండలంలోని నాగవరం పంచాయతీ చొప్పవారిపల్లి, దేవుని నాగవరం, సీఎం రాచపల్లి పంచాయతీ అలివేలు మంగాపురం, వెంకట్రాజుపల్లి, నగిరిపాడు, మార్గోపల్లి, కె.ఎస్.అగ్రహారం, బాక్రాపురం కొత్తపల్లి, చెర్లోపల్లి, తిమ్మాయపాలెం, చిట్వేలి పట్టణం, పాత చిట్వేలి, చిల్లవాండ్లపల్లి, తిమ్మయ్యగారిపల్లి, గ్రామాలకు చెందిన పలువురు బాధితులకు స్వయంగా వారి ఇంటి వద్దకే వెళ్లి సీఎం సహాయ నిధి చెక్కులను బాధిత కుటుంబాలకు రైల్వేకోడూరు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్, కూడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి అందజేశారు. ఈ సందర్భంగా ముక్కా వరలక్ష్మి మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారికి సీఎం సహాయనిధి బాధిత కుటుంబాలకు ఒక వరం లాంటిదని ఆమె అన్నారు. అలాగే రైల్వే కోడూరు నియోజకవర్గంలో ఎవరు ఇబ్బందుల్లో ఉన్నా సీఎం సహాయ నిధిని అప్లై చేసుకోవచ్చని ఆమె అన్నారు. సీఎం సహాయ నిధిని బాధిత కుటుంబాలకు అందజేసి, ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయా అని తెలుసుకొని మండలంలోని పలువురు కుటుంబాలకు మేమున్నామని ముక్కా వరలక్ష్మి భరోసా ఇస్తున్నారు. ఈ కార్యక్రమంలో చిట్వేల్ మండల టిడిపి నాయకులు రాజుకుంట నరసింహ, టిడిపి నాయకులు బత్తిన వేణుగోపాల్ రెడ్డి, రైల్వేకోడూరు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ సంగరాజు రవి కుమార్ రాజు, టిడిపి నాయకులు ఏదోటి రాజశేఖర్, జనసేన నాయకులు మాదాసు నరసింహ, మాజీ ఎంపీటీసీ శివప్రసాద్ రాజు, ఆదినారాయణ, రంగయ్య యాదవ్, నాగేశ్వరరావు యానాది రాజు, రాజా, పలువురు ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానిక గ్రామస్తులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# శ్రీ గంగమ్మ జాతరలో యల్లటూరు శివరామరాజు





కడప జిల్లా, మనంన్యూస్: రాజంపేట నియోజకవర్గం, వీరబల్లి మండలం, సానిపాయి గ్రామం జనసేన నాయకులు, మాజీ వార్డ్ మెంబర్ గుగ్గిళ్ళ వెంకటేష్ ఆహ్వానం మేరకు రాజంపేట జనసేన నాయకులు యల్లటూరు శివరామరాజు జాతరలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆశీర్వాదం ప్రజ లందరికీ కలగాలని కోరుతూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుండుపల్లె జనసేన నాయకులు షేక్ సలీం, కాజా ఇస్లాం, మహమ్మద్ కైఫ్, అలాగే రాజంపేట జనసేన నాయకులు మామిళ్ళ రవి, పత్తి నారాయణ, మౌల మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# వీరబల్లి గ్రామ పంచాయతీ - వేలం నోటీస్

వీరబల్లి మనం న్యూస్ ఏప్రిల్ 11: వీరబల్లి గ్రామ పంచాయతీ పరిధిలో గల షాపింగ్ కాంప్లెక్స్‌లోని 6 (ఆరు) రూములను 01.04.2026 నుండి 31.03.2027 వరకూ ఒక సంవత్సరం కాలానికి లీజ్ పద్ధతిలో కట్టుదారులకు ఇస్తూ, ఓపెన్ బిడ్ పద్ధతిలో నిర్వహించబడే వేలంలో పాల్గొనదలచిన అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానించబడుతున్నవి.

వేలంతేదీ: 13.04.2026(సోమవారం )

వేలం సమయం:

ఉదయం :10.00 గం.ల నుండి

వేలం స్థలం: వీరబల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం ప్రాంగణం

అప్‌సెట్ ప్రైస్ ఇలా ఉంటుంది:

షాపింగ్ కాంప్లెక్స్ రూము-1: 36,000 (ముప్పై ఆరు వేల రూపాయలు మాత్రమే)

షాపింగ్ కాంప్లెక్స్ రూము-2: 30,000 (ముప్పై వేల రూపాయలు మాత్రమే)

షాపింగ్ కాంప్లెక్స్ రూము-3: 36,000 (ముప్పై ఆరు వేల రూపాయలు మాత్రమే)

షాపింగ్ కాంప్లెక్స్ రూము-4: 36,000 (ముప్పై ఆరు వేల రూపాయలు మాత్రమే)

షాపింగ్ కాంప్లెక్స్ రూము-5: 8400 (ఎనిమిది వేల నాలుగు వందల రూపాయలు మాత్రమే)

షాపింగ్ కాంప్లెక్స్ రూము-6: 8400 (ఎనిమిది వేల నాలుగు వందల రూపాయలు మాత్రమే)

వేలం డివిజనల్ పంచాయతీ అధికారి, రాజంపేట గారు, విస్తరణ అధికారి (పి.ఆర్ ఉ ఆర్.డి), వీరబల్లి మండలము వారు మరియు ప్రత్యేకధికారి, వీరబల్లి గ్రామపంచాయతీ వారి సమక్షంలో నిర్వహించబడును.

ఆసక్తి కలిగిన వ్యక్తులు వేలం తేదీ నాడు నిర్ణయించిన సమయానికి ముందు గ్రామ పంచాయతీ కార్యాలయానికి హాజరు కావలెను.

వేలములో పాల్గొనుటకు ఆసక్తి కలవారు 25 శాతం దరావత్తు సొమ్ము చెల్లించవలయును

దరావత్తు సొమ్ము ఎలాంటి పరిస్థితి లో వాపసు ఇవ్వబడదు

వేలంలో దక్కించుకున్న వారు మిగిలిన సొమ్ము ను వేలం ముగిసిన వెంటనే చెల్లించి అగ్రిమెంట్ చేసుకునవలయును

నిబంధనల కాపీలు మరియు మరిన్ని వివరాలు గ్రామ పంచాయతీ కార్యాలయంలో కార్యాలయ పని వేళల్లో అందుబాటులో ఉంటాయి.

వేలం నిర్వహించుటకు కానీ లేదా వాయిదా వేయుటకు కానీ గ్రామ పంచాయతీ నిర్ణయం తుదిగా ఉంటుందని గమనించగలరు.

**సం : యస్.జ్యోతీశ్వర రాజు**
**డిప్యూటీ ఎంపీడీఓ, వీరబల్లి మండలం**

# నిర్మలగిరి కాలనీలో యదేచ్ఛగా భూ ఆక్రమణ



సిద్దవటం ఏప్రిల్ 13 (మనంన్యూస్): కోట్లు విలువ చేసే స్థలం కబ్జాదారులు కన్నేశారు ఇంకేముంది భారీ యంత్రాలతో చదును చేసేశారు. సిద్ధవటం మండలంలోని బొగ్గిడివారి పల్లె గ్రామపంచాయతీ పరిధిలోని నిర్మలగిరి కాలనీలో భూఅక్రమార్కులు భూ ఆక్రమణకు పాల్పడ్డారు. పట్టపగలే యంత్రాలు పెట్టి ఇష్టానుసారంగా ప్రభుత్వ స్థలాలను ఆక్రమించారు. పెద్దపల్లి రెవెన్యూ గ్రామ పరిధిలోని 870/3 లో మూడు ఎకరాల 50 సెంట్లు మేరకు ప్రభుత్వ భూమి ఉండేది. చాలాకాలంగా ఈ భూమి ఖాళీగా ఉండటంతో అక్రమార్కుల కళ్ళు పడ్డాయి. గతంలో పలుమార్లు స్థానికులు, స్థానికేతరులు, ఈ స్థలాల వద్దకు వచ్చి ముళ్ళ కంచ ఏర్పాటు చేసుకున్నారు. అధికారుల హెచ్చరికలతో వారు సద్దుమణి ఆదివారం సెలవు రోజు కావడంతో అక్రమార్కులు చెలరేగి పోయి యంత్రాలతో చదును చేసి పనులు చేపట్టారు. ఇందులో మాధవరం, బాకరాపేట, మిట్టపల్లి, ఒంటిమిట్ట సిద్ధవటం గ్రామాలకు చెందిన ఒక్కొక్కరూ 10 సెంట్ల నుండి 30 సెంట్ల వరకు హద్దులు ఏర్పాటు చేసుకున్నారు. ఈ సమాచారం తెలుసుకున్న సమీప గ్రామంలో ఉన్న మిట్టపల్లి వాసులు కొందరు సంఘటనా స్థలానికి చేరుకుని అక్రమార్కులతో వాగ్వాదానికి దిగారు. ఇక్కడ చాలాకాలంగా తమకు స్థలాలు కేటాయించారని ఇప్పుడు వచ్చి స్థలాలు ఎలా ఆక్రమించుకుంటారని ప్రశ్నించారు. జాతీయ రహదారికి కూతవేటు దూరంలో ఈ స్థలాలకు కోట్ల విలువ చేయనున్నాయి. కోట్ల విలువచేసే భూములను బరితెగించి ఆక్రమించుకుంటున్నా రెవిన్యూ అధికారులు ఆవైపు కన్నెత్తి కూడా చూడడం లేదన్న ఆరోపణలు వినవస్తున్నాయి.

**పరిశీలించి నివారణ చర్యలు చేపడతా..**

**తహసిల్దార్ ఆకుల తిరుమల బాబు**


నిర్మలగిరి కాలనీలో భూ ఆక్రమాణలకు పాల్పడుతున్నారనే సమాచారం తమ దృష్టికి రావడంతో నివారణ చర్యలు చేపడుతున్నామని తహసిల్దార్ ఆకుల తిరుమల బాబు తెలిపారు. ఆక్రమణకు పాల్పడుతున్న స్థలాన్ని పరిశీలించామన్నారు. సదరు స్థలం వద్ద ఘర్షణ జరిగే అవకాశం ఉండడంతో రెవిన్యూ సిబ్బందిని పంపి నివారణ చర్యలు చేపట్టామన్నారు.

సదరు స్థలానికి సంబందించిన పత్రాలు తమ వద్ద ఉన్నాయని ఆక్రమణదారులు చెప్పడంతో సదరు పత్రాలు రెవిన్యూ కార్యాలయానికి తీసుకురావాలని చెప్పడం జరిగిందన్నారు. రెవిన్యూ రికార్డుల్లో ఆయా పత్రాలు నమోదు అయినవా లేదా పరిశీలించడం జరుగుతుందని తహసీల్దార్ తెలిపారు.

# అటల్ ల్యాబ్ లను సృజనాత్మక కేంద్రాలుగా తీర్చిదిద్దాలి

## ప్రధానోపాధ్యాయులు బి.దుర్గరాజు



చిట్వేలి ఏప్రిల్ 13 మనం న్యూస్ ప్రతినిధి: అటల్ టింకరింగ్ ల్యాబ్ లను సృజనాత్మక కేంద్రాలుగా తీర్చిదిద్దాలని పిం.యం.శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలచిట్వేల్ ప్రధానోపాధ్యాయులు బి.దుర్గరాజు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని పీ.ఎం.శ్రీ. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న అటల్ బూట్ క్యాంపును సైన్స్ ఉపాధ్యాయులు అందరూ కలిసి ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అటల్ ల్యాబ్‌లలోని మౌలిక సదుపాయాలను ఉపయోగించుకొని విద్యార్థులతో నిరంతరం ప్రయోగాలు చేయించాలని, తద్వారా నైపుణ్యాభివృద్ధి పెంపొందించాలన్నారు. విద్యార్థుల లో దాగివున్న నైపుణ్యాలను అన్వేషణలవైపు నడిపించవచ్చునని ఆయన సూచించారు. ఈ సందర్భంగా అటల్ ఇంచార్జ్ అయిన ఏ శివన్నారాయణ గౌడ్ మాట్లాడుతూ, అటల్ ల్యాబ్‌లు క్రియాత్మకంగా పనిచేసి విద్యార్థులలో ఆవిష్కరణ దృక్పథాన్ని పెంపొందించేలా చేస్తాయని సృజనాత్మకంగా ఆలోచించడానికి ఉపయోగపడతాయని అన్నారు. విద్యార్థులకు మూడు రోజులపాటు ప్రత్యక్షానుభవ కార్యాశాలను నిర్వహించినట్లు ప్రధానోపాధ్యాయులు తెలిపారు.ఈ వర్క్ షాప్ లో నిపుణుల చేత విద్యార్థులకు పిక్టోబ్లాక్స్ ,పేపర్‌ట్రానిక్స్ సర్క్యూట్,ఇన్‌పుట్ సెన్సార్ ఉపయోగించి ఆటోమేటిక్ వాటర్ ట్యాప్ ప్రాజెక్ట్,కాన్వా సాఫ్ట్‌వేర్ గురించి పరిచయం,యాంత్రిక పరికరాలను ఉపయోగించి సొంతంగా పెడల్ బోట్ తయారు చేయండం,టచ్ సెన్సార్ ఉపయోగించి సర్క్యూట్‌ను అభివృద్ధి చేయండం వంటి నైపుణ్యాలను నేర్పించామని అన్నారు. ప్రతిభ కనబరిచిన 40 మంది విద్యార్థులకు ప్రశంసా పత్రాలను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో అటల్ ఇంచార్జ్ ఏ శివనారాయణ గౌడ్ , భాస్కర్ రెడ్డి, లక్ష్మీ కళావతి, సుహాసిని, సునీత కుమారి, సబితా రాణి, మెంటార్ విష్ణు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# అక్రమ మద్యం విక్రయాలపై దాడులు


## 23 మద్యం సీసాలు స్వాధీనం

ముద్దనూరు, ఏప్రిల్, 13, (మనం న్యూస్): మండల పరిధిలో అక్రమ మద్యం విక్రయిస్తున్న శిబిరాలపై దాడులు నిర్వహించి 23 మద్యం సీసాలను స్వాధీన పరుచుకున్నట్లు సోమవారం సిఐ నగేష్ బాబు తెలిపారు. చిన్నదుద్యాల గ్రామానికి చెందిన మనోహర్ కే.కొత్తపల్లి గ్రామ సమీపంలో టీ షాప్, చిన్నదుద్యాల గ్రామ సమీపంలో కూల్ డ్రింక్ షాప్ లో వెంకట ప్రతాపరెడ్డిలు ఎటువంటి అనుమతులు లేకుండా, అక్రమ మద్యం నిల్వ ఉంచి విక్రయిస్తున్నట్లు విశ్వాసనీయ సమాచారం మేరకు సోమవారం స్థానిక సిఐ తోటి సిబ్బందితో కలిసి దాడులు చేపట్టి ఇరువురు వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుని కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. మండల పరిధిలో ఎవరైనా అక్రమ మద్యం నిల్వ ఉంచి విక్రయిస్తున్నట్లు పోలీసుల దృష్టికి వస్తే వారిపై కఠిన చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా హెచ్చరించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి ఎవరైనా ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతుంటే పోలీసులకు సమాచారం అంది వాళ్ళని సమాచారం అందించిన వ్యక్తుల వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

# పేదవారికి అండగా చిట్వేలి మండల టిడిపి యువ నాయకులు రాజుకుంట నరసింహ

## అనారోగ్యంతో బాధపడుతున్న వెలకచర్ల పరశురాంకు రూ.20వేలు ఆర్థిక సహాయం అందజేత





చిట్వేలి ఏప్రిల్ 13 మనం న్యూస్ ప్రతినిధి: చిట్వేలి మండల పరిధిలోని సిద్ధారెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఎలకచెర్ల పరశురాం అనారోగ్యంతో బాధపడుతున్నారని, వారు నిరుపేద వారిని చిట్వేలి మండల టిడిపి యువ నాయకులు రాజుకుంట నరసింహ దృష్టికి తీసుకెళ్లగా ఆయన వెంటనే స్పందించి అనారోగ్యంతో బాధపడుతున్న ఎలకచర్ల పరుశురాం కుటుంబానికి 20,000 వేలు ఆర్థిక సహాయం చేసి పేదవాళ్ల పట్ల ఆయనకున్న మంచితనాన్ని, మనసు చాటుకున్నారు.

తదుపరి 20,వేలు ఆర్థిక సహాయం చేసిన రాజుకుంట నరసింహ కు వారి గ్రామం తరపున వెలకచర్ల పరుశురాం కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

# పంచాయతీ ప్రత్యేక అధికారులతో సమావేశమైన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి



పొద్దుటూరు ఏప్రిల్ 13 మనన్యూస్; ప్రొద్దుటూరు మండలం పరిధిలోని 15 పంచాయతీలకు సంబంధించిన పంచాయితీ ప్రత్యేక అధికారులతో R&B గెస్ట్ హౌస్ నందు సమావేశమైన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి గ్రామంలో సరిపడినంత త్రాగునీరు అందుబాటులో ఉంచడం, పారిశుద్యం మెరుగుపరచడం,కరెంట్ సౌకర్యం, అభివృద్ధి పనులు తదితర అంశాలపై చర్చించి ప్రజలకు సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి ఆదేశించారు.

# అభయ ఆంజనేయుడికి 8 వార్షికోత్సవ వేడుకలు



రాజంపేట ఏప్రిల్ 13(మనం న్యూస్):

రాజంపేటలోని వైబియన్ పల్లి గ్రామంలో వెలిసి ఉన్న శ్రీ శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవస్థానం నందు 8వ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించడం జరిగింది. ఆలయ అర్చకులు అప్పలాచారి రూపిని స్వామి వచ్చిన భక్తులకు వేద ఆశీర్వచనము అందించి తీర్థప్రసాదాలు ఇవ్వడం జరిగింది ఉదయం భక్తులందరికీ అల్పాహార వితరణలు కూడా చేయడం జరిగిందని ఆలయ ధర్మకర్త పోతు గుంట రమేష్ నాయుడు తెలిపారు.